# Official Spokesperson's response to queries regarding the visit of Prime Minister to Bangladesh

March 09, 2020

---

## ప్రధాన మంత్రి బంగ్లాదేశ్ పర్యటనకు సంబంధించి నెలకొన్న ప్రశ్నలపై అధికార ప్రతినిధి స్పందన

మార్చి 09, 2020

**ప్రధాన మంత్రి బంగ్లాదేశ్ పర్యటనకు సంబంధించి తలెత్తిన ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి రవీష్ కుమార్ ఈ విధంగా తెలియజేశారు:**

“బంగ్లాదేశ్ జాతి పిత, బంగబంధు షేక్ ముజీబుర్ రహ్మాన్ శత జయంత్యుత్సవాలను జరపడం కోసం నిర్వహించ తలపెట్టిన ప్రజా కార్యక్రమాలను వాయిదా వేస్తూ బంగ్లాదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సంబంధించి అధికారిక ఉత్తర్వును మేము అందుకున్నాం. బంగ్లాదేశ్‌లో కరోనావైరస్ కేసులు వెలుగు చూసిన నేపథ్యంలో, అలాగే ఈ విషయంలో ప్రపంచ స్థాయిలో విస్తృత ప్రజారోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మార్చి 17న భారత్ ప్రధాన మంత్రిని ఆహ్వానించిన భారీ బహిరంగ సభకు కూడా ఈ వాయిదా ప్రభావం వర్తిస్తుంది.

ఈ స్మారక కార్యక్రమాలను నిర్వహించే కొత్త తేదీలను తర్వాత తెలియజేస్తామని బంగ్లాదేశ్ ప్రభుత్వం మాకు వెల్లడించింది.

ఈ నేపథ్యంలో, గౌరవనీయ ప్రధాన మంత్రి షేక్ హసీనా ఆహ్వానం మేరకు ప్రధాన మంత్రి వచ్చే వారం జరపాల్సిన బంగ్లాదేశ్ పర్యటన వాయిదా పడింది. ఈ వాయిదాకు దారితీసిన అత్యవసర పరిస్థితులను అవగతం చేసుకుంటూనే, మా సహకారాత్మక పొరుగు దేశంగా ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో బంగ్లాదేశ్‌తో భాగస్వామ్యం ద్వారా కలిసి పనిచేసేందుకు భారత్ సంసిద్ధంగా ఉంది.”

**న్యూఢిల్లీ**
**మార్చి 09, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.